VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ ఆదివారం 13 ఏప్రిల్ 2025
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 262
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2లో

## ఐసీఐసీఐ నుంచి రుణం తీసుకోలేదు



## తొలుత మూడు మండలాల్లో
# భూభారతి

ప్రయోగాత్మకంగా అమలు.. అనంతరం రాష్ట్రమంతా విస్తరణ
ప్రజల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ
పోర్టల్‌పై అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
'ఇందిరమ్మ ఇళ్ల' దందాలు చేస్తే కేసులు నమోదు చేయాలని ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలో భూభారతి పోర్టల్‌ను తొలుత ఎంపిక చేసిన మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. పోర్టల్‌పై అవగాహన కల్పించేందుకు అన్ని మండలాల్లో సదస్సులు నిర్వహించనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా సేవలను విస్తరించనున్నారు. పోర్టల్‌ను ఈ నెల 14న (సోమవారం) ప్రారంభించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం తన నివాసంలో సమీక్ష నిర్వహించి.. అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపైనా ఆయన సమీక్షించారు. భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందుబాటులో ఉండేలా పోర్టల్‌ను రూపొందించామని సీఎం తెలిపారు. భూభారతి ప్రారంభోత్సవం అనంతరం రాష్ట్రంలో మూడు మండలాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి.. కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు పోర్టల్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అనంతరం రాష్ట్రంలోని అన్ని మండలాల్లోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి సలహాలు, సూచనలను స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. వెబ్‌సైట్‌తోపాటు యాప్‌ను పటిష్ఠంగా నిర్వహించాలన్నారు. అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని, ఇందిరమ్మ కమిటీలు రూపొందించిన జాబితాను మండల అధికారులతో కూడిన బృందం క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు పొంది నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు వారు పొందిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు మంజూరైన ఇంటికి వారి సౌలభ్యం ఆధారంగా విలువలో అదనంగా 50% మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. లబ్ధిదారులకు ఆర్థికపరమైన ఊరట కల్పించేందుకు సిమెంటు, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని సీఎం తెలిపారు. సమీక్షలో మంత్రి

పొంగులేటి, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి, రెవెన్యూశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్, సీఎం ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాసులు, భూచట్టాల నిపుణుడు సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అవినీతిపై పోరాటాలు చేస్తాం

కాంగ్రెస్ అవినీతిపై పోరాటాలు చేస్తామని.. ఈ నెల 27న పార్టీ రజతోత్సవ బహిరంగ సభ తరువాత రాష్ట్రమంతటా ఏడాదిపాటు సంబురాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరణ చూరగొంటామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

కరీంనగర్: కాంగ్రెస్ అవినీతిపై పోరాటాలు చేస్తామని.. ఈ నెల 27న పార్టీ రజతోత్సవ బహిరంగ సభ తరువాత రాష్ట్రమంతటా ఏడాదిపాటు సంబురాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరణ చూరగొంటామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తిలో నిర్వహించనున్న సభకు సంబంధించి ఏర్పాట్లపై శనివారం కరీంనగర్‌లోని భారాస కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. అంతకుముందు విలేకరులతో మాట్లాడారు. 'రెండు దిల్లీ పార్టీలలో ఒకటి చెప్పులు మోసేది.. ఇంకోటి డబ్బు సంచులు మోసేది.. ఆ రెండూ తెలంగాణకు అన్యాయం చేశాయి. కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూశారు. 28 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా మేడిగడ్డ బ్యారేజీ తట్టుకుని నిలబడింది.. భూకంపం వచ్చినా నిలబడుతుంది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలితే ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. హెచ్‌సీయూ భూమి 400 ఎకరాలను కుదవబెట్టామని రూ.10వేల కోట్ల రుణం తీసుకున్నామని పీసీసీ అధ్యక్షుడే చెప్పారు. భాజపా ఎంపీ ముంబయికి చెందిన దళారీని తీసుకొచ్చి రూ.170 కోట్ల లంచం ఇచ్చి ఒప్పందం కుదిర్చినట్లు మా దృష్టికి వచ్చింది. మరిన్ని ఆధారాలను త్వరలో బయట పెడతాం. 15 నెలలుగా భాజపా.. రేవంత్‌రెడ్డిని అన్ని రకాలుగా కాపాడుతోంది. రేవంత్‌రెడ్డికి బండి సంజయ్ అడ్డుగా నిలబడి ఆదుకుంటున్నారు. కాంగ్రెస్,

భాజపా ఒక్కటే కాకుంటే ఈ మొత్తం వ్యవహారంపై విచారణ చేయాలి. పన్నేతర ఆదాయం కోసం మా హయాంలో భూములను ప్రభుత్వ సంస్థలతోనే విక్రయించాం. రూ.1100 కోట్లతో పూర్తయ్యే మూసీ ప్రక్షాళనకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తూ ఈ ప్రభుత్వం కుంభకోణానికి తెరలేపింది. మంత్రి శ్రీధర్‌బాబుకు

మూసీలో ఏమి జరుగుతుందనేది తెలియదు. అమృత్ నిధుల స్కాం విషయంలో కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు' అని కేటీఆర్ ప్రశ్నించారు.

సమావేశంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ కె.సంజయ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, నేతలు రసమయి బాలకిషన్, రవిశంకర్, విద్యాసాగర్‌రావు, పుట్ట మధు, కోరుకంటి చందర్, సతీష్‌బాబు, జిల్లా భారాస అధ్యక్షుడు రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


## 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే


2లో

మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి
సుప్రీం తీర్పుతో 10బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల

ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని సంచలనాత్మక తీర్పు వెలువరించింది.

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం


2లో

బంగారం ధరలకు భారీగా రెక్కలు
ఐదుశాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు

ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది.



## శోభాయాత్ర

హిందువులంతా సంఘటితమైతేనే హిందూ రాజ్యం సాధ్యమవుతుందని వీహెచ్‌పీ జాతీయ నేత, మాజీ ఎంపీ రాంవిలాస్ వేదాంతి పేర్కొన్నారు. హనుమంతుడిని ఆదర్శంగా తీసుకుని హిందూ ధర్మరక్షణకు యువత కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ), బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'వీరహనుమాన్ విజయ్ యాత్ర'ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే కాకుండా ప్రపంచమంతా హిందూ జీవన విధానానికి అలవాటు పడుతున్నారని చెప్పారు. అయోధ్యలో రామమందిర నిర్మాణంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది హిందువుల కల సాకారమైందన్నారు. హైదరాబాద్ నగరం పేరును భాగ్యనగర్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్‌రావు, వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, పగుడాకుల బాలస్వామి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా, గౌలిగూడ రామ మందిరం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర వివిధ ప్రాంతాల మీదుగా తాడ్‌బండ్ దేవాలయం వరకు కొనసాగింది.

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు
బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి



2లో

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

మాతృభూమికి సేవ చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి
కేంద్రహోంమంత్రి అమిత్ షా


2లో

వేగుచుక్క

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు

హైదరాబాద్: 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు- రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ-ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ-ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జనగామ:** రైతు సంక్షేమం, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. లింగాల ఘనపూర్ మండలానికి అశ్వరావుల్లి కుడి కాలువ ద్వారా మొట్ట మొదటిసారి గోదావరి జలాలు తీసుకురాగలిగామని శ్రీహరి అన్నారు..లింగాల ఘనపూర్ మండలం సిరిపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమనికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యానికి మద్దతు ధర అందించడంతో పాటు సన్నాలకు 500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. సన్నాలకు 2320 రూపాయలు, దొడ్డు రకానికి 2300రూపాయల మద్దతు ధర అందిస్తున్నట్లు వెల్లడించారు. బయట మార్కెట్ లో తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని రైతులు నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు 500బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని తెలిపారు. సిరిపురం గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉన్న విషయం నా దృష్టికి వచ్చిందని వారం రోజులలో త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని అన్నారు. జనగామ నుండి జీడికల్ రోడ్డు జూన్ లోగా పూర్తి చెస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు

**హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీ-జీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు-? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా ? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి(టీ-ఎస్ఐఐసీ) ఎటు-వంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీ-ఎస్ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజి చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చు కున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీ-ఎస్ఐఐసీకి అకౌంటు- బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.'

## 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

న్యూఢిల్లీ:రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

విజయవాడ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు- పొడిచింది. మోడీ దేశ అభువృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం



**న్యూఢిల్లీ:** అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది.
శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు- చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీ-వల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటు-న్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టు-బడుల్లో ఒక-టైన గోల్డ్ ఈటీ-ఎఫ్ ద్వారా పెట్టు-బడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

ముంబై: ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహరాజ్‌ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు.12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడింది, భాష రక్షించబడింది. స్వాతంత్య్రం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం' అని అమిత్ షా అన్నారు. నేడు హిందవి

స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిందని, భారతదేశం స్వాతంత్యం÷-ర వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానలో ఉంటామని ఆయన అన్నారు.

## మతాల మధ్యచిచ్చు పెట్టే కుట్రలు

అమరావతి: కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఏపీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. తన పత్రికలో తప్పుడు కథనాలు ప్రసారం చేయిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవులు, ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి, తిరుమలలో గోవుల మృతి అంశాలను వాడుకుంటున్నారని మంత్రి కొల్లు మండిపడ్డారు.అందులో భాగంగానే టీటిడి ప్రతిష్టను దిగజార్చేందుకు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పన్నాగాలు పన్నుతున్నారని మంత్రి కొల్లు ఆరోపించారు. 100 గోవులు మృతిచెందాయంటూ ఎస్వీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అన్యమతాన్ని అనుసరిస్తూ నాస్థికుడిగా చెప్పుకునే కరుణాకర్ రెడ్డి.. టిటిడీపై చేయని కుట్రలు లేవని మంత్రి కొల్లు నిప్పులు చెరిగారు. తాళిబొట్ల కుంభకోణం, ప్లాస్మా టీవీల కుంభకోణం, డాలర్ల మాయంతోపాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూమన నిధులు సైతం దారి మళ్లించారని ఆరోపించారు.

ఛైర్మన్‌గా తిరుమలలో బస్ టికెట్లపై అన్యమత ప్రకటనలు రాయించిన ఘన చరిత్ర భూమనదని భగ్గుమన్నారు. తిరుమల ఏడు కొండలను ఐదు కొండలుగా మార్చే కుట్రలు సైతం చేసి స్వామివారి ప్రతిష్టను దిగజార్చాలని కుతంత్రాలు పన్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా నేడు మరోసారి గోవుల మృతి పేరుతో నాటకం ఆడుతున్నారని ఆగ్రహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఓ మతానికి అంటగట్టి రాజకీయ లబ్ధిపొందాలని వైసీపీ చూసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ముస్లింలను

సైతం రెచ్చగొట్టాలని చూశారని ధ్వజమెత్తారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద్వ వైకరి చూపి ముస్లింలను వైసీపీ మోసం చేయాలని చూసిందని మంత్రి కొల్లు దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న వైసీపీ నేతలపై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి, సాక్షిపై ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలో ఫిర్యాదు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.




## ఐసీఐసీఐ నుంచి రుణం తీసుకోలేదు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీజీఐఐసీ) బాండ్లను వేలానికి పెడితే కొన్ని కంపెనీలు కొనుగోలు చేసి, ఆ సొమ్మును ఐసీఐసీఐ బ్యాంకులో డిపాజిట్ చేశాయని, ఆ బ్యాంకు నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి రుణం తీసుకోలేదని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. ఆర్‌బీఐ నిబంధనలు పాటించకుండా రూ.10 వేల కోట్లు తెచ్చామంటూ కేటీఆర్ ఆరోపించారని, ఎవరైనా బాండ్ల విక్రయం ద్వారా నిధులు సేకరిస్తే నిబంధనలకు విరుద్ధం అవుతుందా అని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి మాట్లాడుతూ... “బాండ్లను టీజీఐఐసీ జారీ చేసింది. సెబీ నిబంధనలకు అనుగుణంగా వాటిని వేలం వేయగా 37 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ఐసీఐసీసీ బ్యాంకులో నిధులు జమచేస్తే అవి ఆ బ్యాంకు ఇచ్చిన రుణాలు ఎలా అవుతాయి? విదేశీ పెట్టుబడిదారులు కూడా ఈ బాండ్లను కొన్నారు. రూ.10 వేల కోట్లు ఎటుపోయాయని కేటీఆర్ అడుగుతున్నారు. మేం రూ.8,476 కోట్లు సేకరించగా... వాటికి కొంత కలిపి రుణమాఫీకి రూ.2,146 కోట్లు, రైతుభరోసాకు రూ.5,463 కోట్లు, సన్న బియ్యం బోనస్ చెల్లింపులకు రూ.947 కోట్లు ఖర్చు చేశాం. ఇలా రైతుల సంక్షేమానికి ఖర్చు చేయమంటారా... వద్దా? అనేది భారాస చెప్పాలి. పైగా మేం 9.35% వడ్డీతోనే నిధులు సేకరించాం. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భారాస ప్రభుత్వం 10.9% వడ్డీకి రుణాలు తీసుకుంది.

ప్రగతిని అడ్డుకోవడానికి కుట్రలు

పారదర్శకంగా టెండర్లు పిలిచి సెబీలో రిజిస్టర్ అయిన 'ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్, అడ్వయిజర్స్ ప్రైవేటు లిమిటెడ్' అనే సంస్థను మర్చంట్ బ్యాంకర్‌గా నియమించాం. ఈ సంస్థకు నిబంధనల ప్రకారం ప్రొఫెషనల్ రుసుం చెల్లిస్తే కేటీఆర్ తప్పు పడుతున్నారు. గత భారాస పాలనలో అదే సంస్థకు పనేమీ జరగకున్నా.. రూ.10 కోట్లను ప్రొఫెషనల్ రుసుంగా చెల్లించారు. అది సరైందా? మరి... అదే సంస్థకు అదే పద్ధతిలో రుసుం చెల్లించి బాండ్ల విక్రయం ద్వారా మా ప్రభుత్వం నిధులు సేకరిస్తే తప్పా? ఏదో ఒక నెపం మోపి అభివృద్ధిని అడ్డుకోవాలని భారాస ప్రయత్నిస్తూ రాష్ట్ర సంక్షేమానికి నిరోధకంలా తయారైంది. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై రాజకీయం చేయబోయారు. ఏఐని ఉపయోగించి బోగస్ చిత్రాలను, వీడియోలను రూపొందించి దుష్ప్రచారం చేశారు. వైజాగ్‌లో ఒకరి ఇంటి ముందుకు వచ్చిన వన్యప్రాణిని కంచ గచ్చిబౌలిలో వచ్చినట్లు బోగస్ చిత్రం తయారు చేయించారు. తొమ్మిదేళ్ల క్రితం రాజస్థాన్‌లో చనిపోయిన జింకను ఈ భూముల్లో చనిపోయినట్లు యానిమేటెడ్ చిత్రాన్ని రూపొందించారు. ఏనుగు ఉన్నట్లు చూపారు. అసలు సెంట్రల్ వర్సిటీ ప్రాంతంలో ఏనుగు ఉంటుందా? ఏనుగులు వెళుతుంటే వాటి వెనుక పొక్లెయిన్లు వస్తున్నట్లు ఏఐతో చిత్రాలను రూపొందించారు. మేం చట్టాన్ని అతిక్రమిస్తే ప్రతిపక్ష పార్టీ ఎత్తిచూపాలి. కానీ, ఏఐతో బోగస్ చిత్రాలను సృష్టించి, వాటిని సోషల్ మీడియాలో పెట్టి పర్యావరణవేత్తలను రెచ్చగొట్టారు.

రూ.5,200 కోట్ల విలువైన భూమిని రూ.30 వేల కోట్ల విలువైందిగా ప్రభుత్వం చూపిందని కేటీఆర్ అంటున్నారు. కానీ, సీబీఆర్ఐ అనే అంతర్జాతీయ రియల్ఎస్టేట్ అధ్యయన సంస్థ ఈ భూముల విలువను రూ.20,563 కోట్లుగా నిర్ధారించింది.

పట్టా పాసుపుస్తకాలు లేకుండా వర్సిటీ భూములను టీజీఐఐసీకి ఎలా మార్చారని కేటీఆర్ అంటున్నారు. టీజీఐఐసీకి భూములిచ్చినా పాసుపుస్తకాలు ఇవ్వరు. భారాస పాలనలో ఫార్మాసిటీ కోసమంటూ రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి 6,400 ఎకరాలను కేటాయించారు. అప్పుడు వాటికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారా?

అటవీ ప్రాంతం ఎందుకు తగ్గిపోయింది?

భారాస పాలనలో 11,422 హెక్టార్ల అటవీ భూమిని ఇతర అవసరాలకు మళ్లించారు. తెలంగాణలో 2016-19 మధ్య అటవీ సంరక్షణ చట్టానికి విరుద్ధంగా 12,12,553 చెట్లను నరికేశారంటూ పార్లమెంటులో కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానంలో ఉంది. తెలంగాణ ఏర్పడినప్పుడు 21,591 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం ఉంటే... 2019 నాటికి అది 21,213 చదరపు కిలోమీటర్లకు ఎందుకు తగ్గింది? హరితహారం పేరిట రూ.9,770.24 కోట్లు ఖర్చుపెట్టి మొక్కలు నాటితే అటవీ ప్రాంతం ఎందుకు తగ్గింది? భారాస చేసిన విధ్వంసాన్ని అభివృద్ధి అంటున్నారు. తెలంగాణకు పెట్టుబడులు, ఉద్యోగాలు రావద్దని భారాస అడ్డుకుంటోంది. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సచివాలయంలో మంత్రులతో ఎలాంటి సమీక్ష నిర్వహించలేదు. సచివాలయానికి ఎవరైనా రావచ్చు. సీఎంగా రేవంత్‌రెడ్డి సమర్థంగా పని చేస్తున్నారు. సీఎంను మార్చాలని ఏఐసీసీ అనుకోవడం లేదు” అని ఆయన స్పష్టంచేశారు.

## తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా నాగేంద్రన్

**చెన్నై:** భాజపా తమిళనాడు అధ్యక్షుడిగా పార్టీ నేత, తిరునల్వేలి ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్ ఎన్నికయ్యారు. అన్నామలై రాజీనామాతో పార్టీ కొత్త అధ్యక్షుడని ఎన్నుకుంది. అన్నా డిఎంకెతో పొత్తు కుదరిని దరిమిలా మరుసటి రోజే కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగడం గమనార్హం. చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్‌లు ఈమేరకు ప్రకటన చేశారు. నాగేంద్రన్ ఒక్కరి నుంచే నామినేషన్ రావడంతో ఆయనకే ఈ పదవి ఖరారైంది. ఈ ఎన్నిక వెనక కేంద్ర మంత్రి అమిత్ షా నిర్ణయాలు కీలకంగా పనిచేసినట్లుగా సమాచారం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా, అన్నాడీఎంకేలు జట్టు-కట్టిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. కన్యాకుమారి జిల్లా నాగర్‌కొయిల్ సమీపంలోని వడివీశ్వరంలో 1960లో నాగేంద్రన్ జన్మించారు. ముందు అన్నాడీఎంకేలో ఉన్న ఆయన.. అనంతరం భాజపాలో చేరారు. 2020 జులై నుంచి కాషాయ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జయలలిత, పన్నీరుసెల్వం ప్రభుత్వాల్లో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# ఆరోగ్యకరమైన "సమాజ నిర్మాతలు" మహిళలే.

**పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మనోజ.**
**టియూలో డా"బిఆర్. అంబేద్కర్ ఆలోచనలు స్త్రీల హక్కులు లింగ న్యాయం అనే అంశంపై సెమినార్.**
**ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ ఉపకులపతి టి.యాదగిరి రావు.**

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, ఏప్రిల్ 12:**






ఆరోగ్యకరమైన "సమాజ నిర్మాతలు" మహిళలేనని పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మనోజ అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంతిని పురస్కరించుకుని శనివారం ఉమెన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ భ్రమరాంబిక అధ్యక్షతన డా"బిఆర్. అంబేద్కర్ ఆలోచనలు స్త్రీల హక్కులు, లింగ న్యాయం అనే అంశంపై కార్యశాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా వర్సిటీ ఉప కులపతి ఆచార్య టి.యాదగిరి రావు పాల్గొని మాట్లాడుతూ, యువత పెడధోరణులు పడుతున్న నేపథ్యంలో వర్తమాన సమాజంలో స్త్రీల హక్కులు మరియు లింగ న్యాయం అనే అంశం చర్చించడం అత్యవసరమన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు అధ్యాపకులు బిఆర్. అంబేద్కర్ రచనలు అధ్యయనం చేసి చైతన్యవంతమైన ఆలోచనల ఆచరణ సమాజానికి తెలియజేయాలన్నారు.ప్రధాన వక్తగా హాజరైన పాలమూరు యునివర్సిటీ ఆచార్యులు మనోజ మాట్లాడుతూ, మహిళల హక్కులు, రక్షణ చట్టాల గురించి, హిందూ వివాహ వ్యవస్థ గురించి, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి వలననే భారత దేశంలో మహిళల పరిస్థితి మెరుగైందన్నారు. కుటుంబ వ్యవస్థలో సమానమైన ఆస్తి మహిళలకు లభించాలన్న హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి బిల్లు వీగిపోవడంతో డాక్టర్ అంబేద్కర్ నిరసనగా తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ రాజ్యాంగంలో స్త్రీలకు పురుషులతో సమాన వేతనాలు చెల్లించే చట్టాలు చేయడం, స్త్రీలను గౌరవించి ప్రసూతి సెలవులను ఇప్పించే చట్టాలను చేయడంలో ఆయన కృషి ఎనలేనిదనీ గుర్తు చేశారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రవీణ్ మామిడాల మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల పట్ల లింగ వివక్ష లేకుండా బాలబాలికలను సమానంగా చూడాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ డా. బి స్రవంతి మాట్లాడుతూ, ఆధునిక మహిళలు శాస్త్ర సాంకేతిక రంగంలో ముందున్నారని అన్నారు. దీనికి తాజా ఉదాహరణ తొమ్మిది నెలల పాటు అంగారకునీపై పరిశోధనలు జరిపిన వ్యోమగామి సునీత విలియంను గుర్తు చేశారు. అనంతరం ఆచార్య మనోజాను పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కామర్స్ డీన్ ప్రో. రాంబాబు, సిఓఇ. ప్రొ. సంపత్ కుమార్, డా.బీ.ఆర్ నేత, మరియు విద్యార్థినీ విద్యార్థులు,పాల్గొన్నారు.

# టీయు పరిధిలో ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరిస్తున్నాం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 12:**

**ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ప్రకటన.**
**ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలలో ప్రభుత్వ జాప్యంపై నిరసన.**

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో జరిగే ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఒక ప్రకటనలో తెలిపాయి. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ విషయమై నిరసనను తెలిపాయని అన్నారు. దాంట్లో భాగంగా పలుమార్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంఘ ప్రతినిధుల ద్వారా కళాశాలల ఇబ్బందులను, తమ గోడును విన్నవించామని అన్నారు. దానితోపాటు నేరుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో కూడా పలుమార్లు చర్చలు జరిపినా ఎలాంటి ఫలితం మాత్రం లేదని తెలిపాయి. రియంబర్స్మెంట్ విషయంలో వారు చేస్తున్న జాప్యం వలన ప్రైవేట్ కళాశాలల అద్దె చెల్లించలేక, లెక్చరర్ ల జీతభత్యాలు ఇవ్వలేక యాజమాన్యాల బ్రతుకులు అగమ్యగోచరంగా మారాయన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి పట్ల నిరసిస్తూ ఏమి చేయాలో తెలియని దయనియమైన స్థితిలో బహిష్కరణనే మార్గమని నిర్ణయించుకున్నామని తెలిపాయి. ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ఈనెల 16 నుండి జరిగే ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నామని ప్రకటించారు.

# మొక్కలే శ్వాసగా... మొక్కలే ఆశగా జీవించిన



**వనజీవి పద్మశ్రీ రామయ్య గుండెపోటుతో మృతి**
**కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు**

**ఖమ్మం:వేగుచుక్క న్యూస్,**

మొక్కలే శ్వాసగా...మొక్కలే జీవితంగా..మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.

# ఇందూరు "కాషాయ" మయం













**ఘనంగా హన్మాన్ శోభా యాత్ర.**
**ర్యాలీ ప్రాంబించిన ఎంపీ అరవింద్.**
**పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**
**పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 12:**

జిల్లా కేంద్రంలో హన్మాన్ జన్మోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నగరంలోని శ్రీ నీలకంటేశ్వర ఆలయం వద్ద నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ శనివారం మధ్యాహ్నం ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తతో పాటు హనుమాన్ భక్తులు, హనుమద్దీక్ష స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీరాముని, ఆంజనేయస్వామి ప్రతిమలతో రథం వెంటరాగా నగరంలోని ప్రధాన కూడల్ల మీదుగా, న్యాల్కల్ చౌరస్తాలో గల హనుమాన్ మందిరం వరకు ర్యాలీ సాగింది. రాజరాజేంద్ర చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలు మారు మ్రోగాయి.

**1500 మంది పోలీసులతో బందోబస్తు.**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి ఇతర అధికారులు బందోబస్తు కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు.

విజయ యాత్ర జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు అదేవిధంగా నగరంలో జరిగే హనుమాన్ విజయాత్ర కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్య ఆత్మక ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాటు చేశారు. విజయ యాత్ర జరిగే ప్రాంతాలను ట్రాఫిక్ రద్దీని పురస్కరించుకొని వాహనాలను దారి మళ్లించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పరిధిలో 1500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అన్నదాతను దెబ్బతీస్తున్న అకాల వర్షాలు

**దళారుల ప్రమేయంతో దక్కని మద్దతు ధరలు**
**సకాలంలో ధాన్యం సేకరించలేక పోతున్న ప్రభుత్వం**



**నిజామాబాద్:** తీవ్రమైన ఎండలు, ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడింది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా..ఎలాంటి ప్రయోజ నం ఉండదని రైతులు అంటున్నారు. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ఈ యేడు మొక్కజొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం వరికి ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని చెప్పడంతో జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలనే ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, తదితర పంటలు సాగయ్యాయి. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే కొనుగోలు చేసి టార్గెట్ పూర్తయ్యిందని ప్రకటించుకున్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు పక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నా లు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు.

చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు. ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలకు పంట దిగుబడులు తడిసిపోయే అవకాశం ఉందని, మరో పక్షం రోజుల్లో అకాల వర్షాలు, ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

**మద్దతు ధరలను పట్టించుకోని అధికారులు**
**దళారులకు తక్కువ ధరలకే అమ్ముకోవాల్సిన దుస్థితి**

**కాకినాడ:** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు నత్తనడకన సాగుతు న్నాయి. జిల్లా వ్యాప్తంగా 20 రోజుల నుంచి వరి కోతలు సాగుతున్నాయి. ఇప్పటివరకు 12 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి.43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. కాని ఇందులో వంద మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా నేటికీ కొనుగోలు చేయలేదు. ధాన్యం సేకరణకు జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసినా రైతులకు ఉపయోగపడడం లేదు. ఈ నెల మూడు నుంచి కొనుగోళ్లను ప్రారంభించామని అధికారులు ప్రకటించినప్పటికీ కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించకపోవడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం సవాలక్ష నిబంధనలు విధించడం, కొనుగోలు కేంద్రాలకు సిబ్బంది రాకపోవడంతో అన్నదాతలకు దిక్కుతోచడం లేదు. వాతావరణ మార్పులు, ధాన్యం నిల్వ చేసుకునే వెసులుబాటు-లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇప్పటి వరకూ కేవలం 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ ఏడాది రబీ సీజన్‌లో కాకినాడ జిల్లాలో 1.62 లక్షల ఎకరాల్లో 1.45 లక్షల మంది రైతులు వరిని పండించారు. 5.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, తేమ శాతం తదితర నిబంధనల వల్ల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోపక్క సిబ్బంది కూడా కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో రావడం లేదు. గత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వేతనాలు కూడా ఇవ్వకపోవడంతో చాలామంది విధులకు గైర్హాజరవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొన్నిచోట్ల సిబ్బంది హాజరవుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం నత్తనడకనే సాగుతున్నాయి. ఇప్పటి వరకు రెండు కేంద్రాల నుంచి 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం కేంద్రాల పనితీరుకు నిదర్శనం.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం సాధారణ రకం క్వింటాలు రూ.2,300, ఎ-గ్రేడ్ రకానికి రూ.2,320 మద్దతు ధరగా ప్రకటించింది. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం 75 కిలోలకు సాధారణ రకానికి రూ.1725, ఎ-గ్రేడ్ రకానికి రూ.1740 రావాల్సి ఉంది.

# విశ్వంభర రామగీతం

చిరంజీవి



చిరంజీవి కథానాయకుడిగా... యు.వి.క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం 'విశ్వంభర'. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మాతలు. కునాల్ కపూర్ కీలకపాత్ర పోషిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమాలోని 'రామ... రామ...' అంటూ సాగే పాటని ఈ నెల 12న విడుదల చేస్తున్నారు. ప్రత్యేకమైన పోస్టర్‌తో ఈ విషయాన్ని ప్రకటించాయి సినీ వర్గాలు. భక్తి ప్రధానంగా సాగే ఈ పాట, చిత్రీకరణ మనసుల్ని హత్తుకునేలా ఉంటుందని... ఈ పాటతోనే ప్రచార కార్యక్రమాల్ని మొదలుపెట్టినట్టు సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: ఛోటా కె.నాయుడు, ప్రొడక్షన్ డిజైన్: ఎ.ఎస్.ప్రకాశ్.

# ప్రియాంకని సంప్రదించారా?

అల్లు అర్జున్ – అట్లీ కలయికలో తెరకెక్కనున్న సినిమాని ఇటీవలే అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా చర్చల దశలో ఉన్నప్పుడే పలు విషయాలు ప్రచారంలోకి వచ్చాయి. అల్లు అర్జున్ ద్విపాత్రాభినయం చేస్తున్నారని, ఇందులో హాలీవుడ్‌లోనూ రాణిస్తున్న బాలీవుడ్ తార ప్రియాంక చోప్రా నటిస్తున్నారని.. ఇలా ఎన్నో సంగతులు వినిపించాయి. వీటిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సినిమాని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందిస్తున్నారు. ప్రపంచ మార్కెట్‌పై దృష్టిపెట్టి తీస్తున్న సినిమా కావడంతో, హాలీవుడ్‌లో గుర్తింపున్న ప్రియాంక చోప్రా ఎంపికపైన దృష్టిపెట్టే అవకాశాలే ఎక్కువనేది పరిశ్రమ వర్గాల మాట. ప్రియాంక ఇప్పటికే మహేశ్‌బాబు – రాజమౌళి కలయికలో రూపొందుతున్న సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. మరి అల్లు అర్జున్ సరసన కూడా ఆమె మెరుస్తారా అనేది చూడాలి. సన్‌పిక్చర్స్ నిర్మిస్తున్న అల్లు అర్జున్ – అట్లీ కలయికలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది చివరి నుంచి ప్రారంభం అవుతుంది.



# విజయ యాత్రకు చిన్న విరామం



వరుసగా మూడు బ్లాక్ బస్టర్స్ సొంతం చేసుకుని... ఇండియాస్ నంబర్ ఒన్ హీరోయిన్ ట్యాగ్ రెడీ చేసుకుంటున్న తరుణంలో "సికందర్" చిత్రం రష్మిక కెరీర్ కి స్పీడ్ బ్రేకర్ గా నిలిచింది. అయితేనేం... రష్మిక చేతిలో ప్రస్తుతం 4 సినిమాలున్నాయి. వాటిలో ఒకటి.. రష్మిక స్టార్ డమ్ కు అద్దం పట్టే హీరోయిన్ ఓరియంటెడ్ ఫిల్మ్ కావడం గమనార్హం. "గర్ల్ ఫ్రెండ్" కాకుండా "కుబేర, థామా, రెయిన్ బో" చిత్రాలు వివిధ దశల్లో ఉండగా... డిస్కషన్ దశలో ఓ రెండు భారీ బడ్జెట్ చిత్రాలు ఉండడం గమనార్హం!!



# కేన్స్‌కు జాన్వీ చిత్రం.. భారతీయ సినిమా ప్రపంచాన్ని ఆకర్షిస్తోందంటూ పోస్ట్

నీరజ్ ఘైవాన్ దర్శకత్వంలో వచ్చిన రెండో చిత్రం 'హోమ్ బౌండ్'. ఈ సినిమాలో ఇషాన్ ఖట్టర్, జాన్వీకపూర్ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడీ సినిమా ఈ ఏడాది కేన్స్‌లో ప్రదర్శితం కానుంది. ఈ విషయంపై ఆనందం వ్యక్తంచేస్తూ జాన్వీకపూర్ పోస్ట్ పెట్టారు.

"భారతీయ సినిమా ప్రపంచాన్ని ఆకర్షించే క్షణాలివి. 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'హోమ్ బౌండ్' సందడి చేయనుంది. ఇది మా టీమ్‌కు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి. దీన్ని మీ అందరి ముందుకు తీసుకురావడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. ఇక ఈ ఏడాది కేన్స్‌కు ఎంపికైన ఏకైక భారతీయ చిత్రం ఇదే కావడం విశేషం. దీనిపై నిర్మాత కరణ్ జోహార్ కూడా స్పందించారు. 'భారతీయ సినిమా శక్తికి 'హోమ్ బౌండ్' నిదర్శనం. మన కథల గొప్పతనం ప్రపంచానికి తెలుస్తోంది. ఈ విజయం మనం చిత్ర పరిశ్రమది. రానున్న చిత్రాలకు ఇది ఆశాకిరణం' అని ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు.

హైదరాబాద్‌కు చెందిన నీరజ్ దర్శకత్వంలో వచ్చిన తొలి చిత్రం కూడా కేన్స్‌లో ప్రదర్శించారు. 2015లో ఇండస్ట్రీకి వచ్చిన ఆయన 'మసాన్' చిత్రం తెరకెక్కించారు. రిచా చద్దా, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా 2015లో కేన్స్‌లో ప్రదర్శించారు. ఇప్పుడు రెండో సినిమా కూడా ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపిక కావడంతో ఆయన్ని అందరూ అభినందిస్తున్నారు. 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఈ ఏడాది మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్ వేదికగా జరగనుంది. ఈ చిత్రోత్సవాలకు సంబంధించిన వివరాలను నిర్వాహకులు గురువారం వెల్లడించారు.


# సూపర్ నేచురల్ ప్రేమకథ

దేవన్ హీరోగా నటిస్తూ.. స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'కృష్ణ లీల'. తిరిగొచ్చిన కాలం.. అన్నది ఉపశీర్షిక. జి.జ్యోత్స్న నిర్మాత. ధన్య బాలకృష్ణన్ కథానాయిక. ఈ చిత్ర టైటిల్, మోషన్ పోస్టర్‌ను గురువారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ వేడుకలో హీరో నిఖిల్‌తో పాటు ఎల్వీ గంగాధర్ శాస్త్రి, ఛోటా కె.నాయుడు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో నిఖిల్ మాట్లాడుతూ.. "మోషన్ పోస్టర్ నాకు బాగా నచ్చింది. దీంట్లో దేవన్ పాత్రలోని భిన్న కోణాలు చాలా నచ్చాయి. సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. "ఈ చిత్రం నిజంగా ఓ అద్భుతం. జీవితంలో ప్రతి ఒక్కర్నీ కనెక్ట్ చేసే అంశాలు దీంట్లో ఉన్నాయి" అన్నారు నిర్మాత జ్యోత్స్న. హీరో, దర్శకుడు దేవన్ మాట్లాడుతూ.. "ఇదొక సూపర్ నేచురల్ లవ్‌స్టోరీతో రూపొందుతోంది.



తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుంది. ఈ చిత్ర విషయంలో ఛోటా కె.నాయుడు, గంగాధర్ శాస్త్రి విలువైన సూచనలిచ్చారు" అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ ముత్యాల, అనిల్ కుమార్ తదితరులు

# కొత్త దర్శకుడితో..?



అగ్ర కథానాయకుడు నాగార్జున నుంచి సోలో సినిమా వచ్చి చాలా రోజులైంది. 'నా సామిరంగ' తర్వాత ఆయన మరో సినిమా చేయలేదు. ధనుష్‌తో కలిసి 'కుబేర', రజనీకాంత్‌తో కలిసి 'కూలీ'లో నటిస్తున్నారు. అయితే ఈ మధ్యే ఆయన సోలోగా చేయనున్న సినిమాపై ఓ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఓ కొత్త దర్శకుడు చెప్పిన కథకి పచ్చజెండా ఊపినట్టు తెలుస్తోంది. కథపై ఇంకొన్ని చర్చలు జరిపాక ఆయన ఈ సినిమాని ప్రకటించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.